క్లుప్తంగా

రైతులకు చెక్కుల పంపిణీ

నర్సంపేట రూరల్ : గతేడాది వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులను గురిజాల సర్పంచ్ గోడిశాల మమత రైతు వేదికలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గతేడాది అకాల వర్షానికి 60మంది మిర్చి రైతులకు నష్ట పరిహారం చెక్కులు వచ్చాయన్నారు. ఆకుల రమేష్, అన్న కోమల, రాజమల్లు, ఏతుట సింధు, గడ్డం కొమురయ్య, సంగెం మహేందర్, బొల్లం మోహన్‌రావు, ఆకుల సంపత్, ఎర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం ..

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని వడ్ల కొండకు చెందిన నాల్లం సాయిలు ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా బాధిత కుటుబ సభ్యులను సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ పరామర్శించి ఆర్థిక సాయం అందించి, 50కేజీల బియ్యం పంపిణీ చేశారు.

సన్మానం



రాయపర్తి : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలకేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుడు పనికర మల్లయ్యను గురువారం బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, గారె నర్సయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఐత రాంచందర్, గాదె రవీందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మచ్చ సత్యం, సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.

విరాళాల సేకరణ



ఖానాపురం : మండలంలోని బుధరావుపేట వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో విరాళాల సేకరణ గురువారం కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో గ్రామానికి చెందిన దాతలతో పాటు ఇతర గ్రామాలకు చెందిన వారు సైతం ఆలయ కమిటీ బాధ్యులకు విరాళాలను అందజేస్తున్నారు. న్యాయవాది యూసుఫ్‌అలీ రూ.10వేలు, యశ్వంత్ రూ.10వేలు, భిక్షపతి రూ. 10వేలు, వెంకటేశ్వర్‌రావు దంపతులు రూ.20 వేలు, వెంకటేశ్వర్లు దంపతులు రూ. 10వేలు, శ్రీనివాస్ దంపతులు రూ.10వేలతో పాటు పలువురు దాతలు విరాళాలు అందిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు వెంకటనారాయణ, మురళీ, నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి గ్రామ రజకసంఘం ఆధ్వర్యంలో విరాళం అందజేశారు. గురువారం శివాలయం అభివృద్ధి కోసం తమ వంతుగా రూ.10,116లు కమిటీకి అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్, నాయకులు జనగాం శ్రీనివాస్, రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రజక సంఘం పెద్దలు బోగి రవి, ఎనబోతుల ఉప్పలయ్య, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



నర్సంపేట : ద్వారకపేట గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగాయి. అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు పూజలు నిర్వహించగా స్వామి వారికి దివ్య ప్రబంధ సేవా కాలం, మంగళ శాసనం, వివిధ కైంకర్య దాతలకు వేద పండితులచే మహా ఆశీర్వాదములు అందజేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంధం నరేందర్‌గుప్తా, వైస్ చైర్మన్ నంద్యాల సతీష్‌రెడ్డి, గాండ్లోజు భాస్కర్, ప్రధాన కార్యదర్శి బూరుగు సాంబయ్యగౌడ్, కోశాధికారి మోతె నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు గోపగాని వెంకటేశ్వర్లు, గంట లక్ష్మారెడ్డి, పావనివేణు, సట్ల సతీష్‌గౌడ్, దొంగల నరేష్‌యాదవ్, కూచన రాజు, వరంగంటి సదానందం, వరంగంటి ప్రభాకర్, యదుగురి జగన్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ద్యాగల సురేష్‌లతో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

‘యాపలకుంట’ మాయం

- మోఖ 83.. సర్వే నంబర్ 74
- తప్పుడు సర్వే నంబర్‌తో పట్టాపాస్ బుక్



చెరువును కాపాడాలని కోరుతున్న రైతులు

నల్లబెల్లి : మాముళ్లు ముడితే చాలు..రెవెన్యూ అధికారులు ఇష్టారీతిగా పట్టాపాస్ పుస్తకాలు చేస్తున్నారు. దీంతో దళారుల అగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ధరణిలో లోసుగులను ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా పట్టా చేసిన విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని గోవిందాపూర్ రెవెన్యూ శివారు శంషాబాద్ పరిధిలో సర్వే నంబర్ 83లో యాపలకుంట చెరువు 12ఎకరాల విస్తీర్ణంలో ఉంది. సుమారు 40ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేది. ఈ చెరువుకు పట్టా పాస్‌బుక్‌లు చేయడంతో రైతులు అక్రమంగా చెరువును మట్టితో నింపి క్రమక్రమంగా మాయం చేస్తు వచ్చారు. దీంతో ఆయకట్టు రైతులు సాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. పలుమార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసువెళ్లిన మాముళ్లకు అలవాటుపడి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. పంతులుపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు యాపలకుంట చెరువులో 4ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. పట్టా పాస్‌బుక్ పొందేందుకు రెవెన్యూ అధికారులతో కుమ్మకయ్యాడు. తుమ్మల కుంట సర్వే నంబర్ 74/3/2 సర్వే నంబర్‌లో 3ఎకరాల 27గుంటలు, 74/3/4లో 13గుంటల భూమిని అక్రమంగా తప్పుడు సర్వే నంబర్లతో అధికారులు సదరు రైతుకు పట్టా చేశారు. దీంతో ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధుతో పాటు బ్యాంకు రుణం పొందాడు. అలాగే యాపలకుంట చెరువు నడి మధ్యలో ఇటీవల బోరుబావి వేయించాడు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలకు పాలపడిన అధికారిపై చర్య తీసుకుని యాపలకుంట భూమిని కాపాడాలని రైతులు కోరుతున్నారు.

చర్య తీసుకుంటాం..



యాపలకుంట చెరువు భూమి తప్పుడు సర్వే నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసిన విషయాన్ని స్థానిక రైతులు నా దృష్టికి తీసువచ్చారు. ప్రైవేటు చెరువు భూమి, పట్టా భూములైన ఈ భూముల్లో మట్టి పోయకూడదు, నిర్మాణాలు చేపట్టకూడదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసువెళ్లి చర్యలు తీసుకుంటాం.

-దూలం మంజూల, తహసీల్దార్, నల్లబెల్లి

కూలీలకు డబ్బులు వెంటనే చెల్లించాలి



కూలీలతో మాట్లాడుతున్న ఇస్మాయిల్

సంగెం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు వెంటనే చెల్లించాలని ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి ఇస్మాయిల్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనిచేసిన కూలీలకు 20రోజులైనా డబ్బులు ఖాతాలలో జమ కాలేదన్నారు. పనిచేసే చోట నీడ, తాగునీటి వసతి లేదన్నారు. వేసవిలో ఎండ తీవ్రత వల్ల కూలీలకు వడదెబ్బ సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

- పాక్షికంగా కవయిత్రి మొల్ల విగ్రహం ధ్వంసం



ధర్మారం రైల్వే గేటు జంక్షన్‌లో డివైడర్‌ను ఢీకొన్న ట్రాక్టర్..



రవీందర్(ఫైల్)

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామ రైల్వే గేటు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. మృతుడి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామానికి చెందిన బీమల్ల రవీందర్(22) అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన ఈదుల స్వామి కిరాయికి రమ్మనగా వెళ్లి అతడి కర్రలను ట్రాక్టర్‌లో లోడ్ చేసుకుని వరంగల్‌కు బయలుదేరాడు. ఈదుల స్వామి ట్రాక్టర్ ట్రాలీలోని కట్టెల లోడ్‌పై కూర్చోగా రవీందర్ ట్రాక్టర్‌ను నడుపుతున్నాడు. కాగా గురువారం తెల్లవారుజామున ధర్మారం రైల్వే గేటు వద్దకు రాగా అజాగ్రత్తగా, అతివేగంగా ట్రాక్టర్‌ను నడపడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ వెంటనే మృతి చెందగా కర్ర లోడ్‌పై కూర్చుని వస్తున్న స్వామికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో డివైడర్ వద్ద ఏర్పాటు చేసిన కవయిత్రి మొల్ల విగ్రహం కిందపడి పాక్షికంగా ధ్వంసమైంది. డ్రైవర్ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజు తెలిపారు.

గీతకార్మికుడికి గాయాలు

దుగ్గొండి : మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన గీతకార్మికుడు కక్కెర్ల రాజు వృత్తిలో భాగంగా గురువారం కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడ్డాడు. దీంతో రాజుకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. కాగా బాధితుడికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.

సెల్‌ఫోన్ అప్పగించిన ఆటోడ్రైవర్



నర్సంపేట రూరల్: బాధితురాలికి సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఆటో డ్రైవర్ నరేష్, సీఐ రమేష్



అజయ్ వద్ద నుంచి సెల్‌ఫోన్ సేకరిస్తున్న పోలీసులు

నర్సంపేట రూరల్ : ఆటోలో మర్చిపోయిన సెల్‌ఫోన్‌ను పోలీసుల సమక్షంలో ప్రయాణికురాలికి అప్పగించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. సీఐ పులి రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖానాపురం మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి శిల్ప నర్సంపేటకు వస్తున్న క్రమంలో తాను ప్రయాణించిన ఆటోలో సెల్‌ఫోన్ పడిపోయింది. ఆమె గమనించకుండా ఆటో దిగి వెళ్లిపోయింది. కాగా ఆటో డ్రైవర్ నరేష్ ఆ ఫోన్‌ను గమనించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దీంతో బాధితురాలికి సమాచారం అందించి ఫోన్ అప్పగించారు. ఆటో డ్రైవర్ నరేష్‌ను సీఐ పులి రమేష్, ఎస్సై రవీందర్ తదితరులు అభినందించారు.

ఖానాపురం : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని బాధితుడికి పోలీసులు గురువారం అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గీసుగొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన చంద్రమోహన్ ఈనెల 23న వరంగల్ బస్టాండ్ సమీపంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో వెంటనే గీసుగొండ పోలీసులను ఆశ్రయించాడు. ఇటీవల సీపీ రంగనాథ్ ప్రకటించిన విషయాన్ని తెలుసుకుని సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో వివరాలు సేకరించిన పోలీసులు సెల్‌ఫోన్ ఎక్కడుందో అనే విషయాన్ని గుర్తించారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేటలో ఉన్నట్లు గుర్తించగా పోలీసులకు సమాచారం అందించడంతో బుధరావుపేటకు చెందిన అజయ్ అనే యువకుడి వద్దకు వెళ్లి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



బియ్యం అందజేస్తున్న ఆటో యూనియన్ బాధ్యులు

చెన్నారావుపేట : మండలంలోని కాల్‌నాయక్ తండాకు చెందిన బాదావత్ భద్రు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ.20వేల ఆర్థిక సాయంను గురువారం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఇసంపెల్లి మహేందర్, ఉపాధ్యక్షుడు వట్టిపెల్లి యుగేందర్, కార్యదర్శి జంగిలి శివకోటి, వెల్దె రఘు, బోనాల యాకయ్య, గడ్డం సుమన్, జంగిలి రవి, బాబు, వెల్దె సదానందం, నర్సింహ, దేవా, యుగేందర్, రాజు, అనిల్‌లు ఉన్నారు.

పరామర్శ

వరంగల్(పర్వతగిరి) : మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన బీమాండ్ల రవీందర్(25) గురువారం గీసుకొండ వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు ఎంజీఎంలో మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాని శ్రీనివాస్, నెక్కొండ శ్రీనివాస్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం



చెన్నారావుపేట : మండలంలోని బోడమాణిక్యం తండాకు బీటీ రోడ్డు మంజూరు కావడం హర్షణీయమని సర్పంచ్ బోడ ఆనంద్‌నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో బోడ మాణిక్యం తండాకు బీటీ రోడ్డు మంజూరు అయిందన్నారు. దీంతో పనులు ప్రారంభించడానికి రోడ్డు ఇరువైపులా ట్రెంచ్ పనులు చేయించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాతంగి కొంరయ్య, బోడ అరుణ్‌కుమార్, దర్గయ్య, రాజన్న, రాఖేష్, శంకర్, దేవ్‌సింగ్, లక్ష్మణ్, సుధాకర్, బాలు తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓను కలిసిన సర్పంచ్‌లు

సంగెం : ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్‌రావును మండల సర్పంచ్‌లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు ఆధ్వర్యంలో ఎంపీడీఓకు పూలబొకే అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు బొల్లేబోయిన కిశోర్ యాదవ్, మామిడాల సుదర్శన్, కక్కర్ల కుమారస్వామి, మెరుగు మల్లేశం, గూడ కుమారస్వామి, సట్ల రాజు, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతి

నర్సంపేట : పట్టణానికి చెందిన సమ్మయ్య-పుష్పవతి వృద్ధులు జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకుడు మేరుగు శివకోటియాదవ్‌ను గురువారం విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ బంధువుల వద్ద స్థలాన్ని కొనుగోలు చేశామని, వాయిదా ప్రకారం డబ్బులు చెల్లించిననప్పటికి రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు భూమి ఇప్పించాలని కోరారు. దీంతో వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించి అండగా నిలుస్తామని శివకోటియాదవ్ భరోసా కల్పించాడు.

పేదల జీవితాల్లో వెలుగులు



దుగ్గొండి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎంపీపీ కాట్ల కోమల అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. ప్రతి వ్యక్తికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు అందించడం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మలపెల్లి మహేందర్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి మహాధర్నాను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న అక్కెనపల్లి యాదగిరి

సంగెం : హామాలీలను సంక్షేమ బోర్డులో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడే ఉత్సవాల్లో ప్రతి కార్మికుడు పాల్గొని ర్యాలీ తీసి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షుడు పోలబోయిన శ్రీనివాస్, హామాలీ సంఘం అధ్యక్షుడు గుల్లపల్లి కుమారస్వామి, చిర్ర శోభన్‌బాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

కాజ్‌వే ఏర్పాటు చేయండి



సంగెం : మండలంలోని కాపులకనిపర్తి వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణానికి కాజ్‌వే ఏర్పాటు చేయకుండా దారి మళ్లించడం ఏంటని పలువురు ప్రయాణికులు ఆర్ అండ్‌బీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ నుంచి మహబూబాబాద్ వైపు వెళ్లే వాహనాలు కాపుకనిపర్తి గ్రామపంచాయతీ నుంచి ఆశాలపల్లి మీదుగా కూచన గార్డెన్ దగ్గర ప్రధాన రహదారి వరకు రాకపోకలకు దారి మళ్లించారు. దీంతో రోడ్డు బాగాలేక నానా అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు ఆశాలపల్లి, కాపులకనిపర్తి గ్రామాల్లో మూల మలువుల వద్ద తిరిగేందుకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన చోట తప్పకుండా పక్క నుంచి దారి ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, కనీసం ద్విచక్ర వాహనాలు, నడిచి వెళ్లే వారికి కూడ అవకాశం లేకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం పట్ల అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి పక్కన కాజ్‌వేను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

మేడే వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సంపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, కనీస వేతనాల పెరుగుల, పని భద్రత, పని గంటల తగ్గింపుపై దేశంలోని కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం మేడే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. దేశంలో కార్మిక వర్గం స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు తొత్తులుగా మారిందన్నారు. 44చట్టాలను సవరణల పేరిట కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను హరించి వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నర్సంపేట డివిజన్ నాయకులు జవహర్‌లాల్, మనోహరచారి, రాజేందర్, రాజు, లింగన్న, నారాయణ, కరుణాకర్, అశోక్, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

మే డేను ఘనంగా నిర్వహించాలి

చెన్నారావుపేట : మే డే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునీశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో హామాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. మర్రి సాంబయ్య, నర్సింహా, ఎదురబోయిన సాంబయ్య, పిట్టల సుధాకర్, లక్క కుమారస్వామి, అరిగెల రాజు, వీరస్వామి, మంద యాకయ్య, ఒడ్డె రాజు తదితరులు ఉన్నారు.

ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని

నర్సంపేట : పట్టణంలోని శ్రీభక్త మార్కండేయ కాలనీలో పట్టణ పద్మశాలీ సంఘం నర్సంపేట అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్, గౌరవ అధ్యక్షుడు బాల్నె సర్వేశం అధ్యక్షతన పద్మశాలీ ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, కౌన్సిలర్ జుర్రు రాజు గురువారం పనులను ప్రారంభించారు. రుద్ర ఓంప్రకాశ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పెద్ది ఇచ్చిన మాటకు ప్రకారం రూ.కోటి రూపాయలు మార్కండేయ కాలనీలో పద్మశాలీ ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం కేటాయించారన్నారు. కార్యక్రమంలో నామాల సత్యనారాయణ, కూచన శ్రీనివాసరావు, పెండెం శివానంద్, రాజేశ్వరి, వెల్దండి స్వరూప, కోదాటి అనిత, బాల్నె సుభాష్, జడల శ్రీనివాస్, కొమ్మాలు, బాల్నె బాల్‌లింగం, జగన్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న చిర్ర సూరి

నర్సంపేట : వేలాది ఎకరాలలో రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, మామిడి పంటలకు భారీ నష్టం జరిగిందని, నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించి వర్షాలకు తడిసిన మొక్కజొన్న, ధాన్యాన్ని మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం అడ్డూరి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ.. వారం రోజులుగా కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు వేసిన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. చేతికి అందిన పంటలు అకాల వర్షాల కారణంగా పూర్తిస్థాయిలో ధ్వంసం కావడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అల్లం నారాయణ, రాజేందర్, జవహర్‌లాల్, ధార లింగన్న, సారంగం, రమేష్, రఘుపతి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రాయపర్తి: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



వర్ధన్నపేట: రామవరంలో..

రాయపర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని జేతురాం తండా, మైలారం, మహబూబ్‌నగర్, ఏకేతండా, సూర్య తండా, రాగన్నగూడెం, మొరిపిరాల, కాట్రపల్లి, బురహాన్‌పల్లి, కొండూరు, జింకురాంతండా గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ సత్యనారాయణ, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్‌లు జక్కుల వెంకట్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, పూస మధు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లేతాకుల సుమతియాదవరెడ్డి, కర్ర సరితారవీందర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దేవేందర్, యాదమ్మ, హేమలతారవీందర్ రెడ్డి, అమ్మి, సుందర్‌నాయక్, అష్రఫ్‌పాషా, సీసీలు, వీవోలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుపక్షపాతి సీఎం కేసీఆర్

వర్ధన్నపేట : రైతులను అన్ని విధాల ఆదుకుంటూ రైతుపక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలిచారని జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని రామవరం, దివిటిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళారుల చేతికి వెళ్లకుండా ప్రభుత్వ మద్దతు ధరతో నేరుగా రైతు నుంచి కొనుగోలు చేసి డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రామవరం సర్పంచ్ కర్ర వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.